# నవనాగరికత.

కొత్తపల్లి శ్రీరాములుగారు.

రమేశము కొంత అప్‌టూడేట్‌ఫ్యాషన్ మనిషి అని చెప్పకతప్పదు. మనవాడికి సుమారు యిరువై ఏండ్లు వుంటాయి. అతడు B. A., L. T. చదివి వుద్యోగముకొరకు ఎదురు చూచుచున్నాడు. మన వాడి యింటివారందరు వూరిలో లేరు. మనవాడు మాత్రము ఒక్కడే హోటల్‌భోజనము చేస్తూయు న్నాడు. మనవాడియింటికి ఎదురుగా పుర్వాచార పరాయణులయిల్లు ఒకటికలదు. ఆయింటిలోనే ఒక బాలవితంతువు కలదు. ఆమెపేరు కమల. ఆమెకు 16 యేండ్ల వయస్సుండును. ఆమె కాపురమునకు వచ్చి నతోడనే భర్త జారిపోయినాడు. అందుచేత తండ్రిగా రింటివద్దనే వుంటున్నది. ఆమె తర్డుఫారము చదివి యున్నది. ఫ్యాషనులకు లోటులేనిదే కాని యింటి లో ముసలివారిబాధచేత సాధారణముగా బ్రతుక వలసివచ్చినది. మనవాడు బయటకొచ్చినప్పైన ఆమె బయటకు తయారు. యింతకెందుకు ఆమె ఒకసైటు పారేసింది. కాని మనవాడి కిష్టములేదు ఏకారణము చేతనో......

రమేశం ఒకరోజున సినీమాకు మొదటిఆటకు బయుల్దేరినాడు. చేతులవరకుండు గ్లాస్కో కళ్ళీల ఆఫారము గ్లాస్కోపంచి గూడకట్టు చేతికి రిష్టువాచీ గోల్డుఫ్రేముతో అమర్చిన ముక్కద్దములు తలమా త్రము ఫ్యాషనునకు లోటులేకుండా ఎగద్రువ్విడి క్రాపు కాళ్ళకు రబ్బరుబూట్‌వేసుకొని బయల్దేరి నాడు. అప్పటికే ఆరుంపావు అగుటచేసి మనవాడు త్వరగా బయల్దేరినాడు. అప్పటికి భాను డపరాద్రిని గ్రుంకెను. పురపాలకసంఘమువారి విద్యుద్దీపము లు వెలుగమొదలిడెను. మనవాడు మెయిన్‌రోడ్డు మీద వెళ్ళుచున్నాడు. అట్లు వెళ్లుచు అడ్డదారికడ Sudden break; ఏమా అని మీరు సందేహిం చనక్కరలేదు. "ఒక నవనాగరిక," బాలిక సుమా రు 16 యేండ్ల వయస్సుండును. ఆమె వైట్‌రోజు సిల్కుచీర ముంగాళ్ళవరకు వ్రేలాడుచుండెను. నున్నగాదువ్విన ప్రక్కపాపిడి నుదుటపైబడు ముం గురులు కాలరుగల జాకెటు బుజములవరకు వ్రేలా డు లోలాక్కులు ముక్కద్దములు చేతులకు ఫేషను నకు లోపములేకుండా రెండేసిగాజులు చేతికి గోల్డు చైనుతోనున్న చేతిగడియారము కాళ్ళకు బర్మా స్లిప్పర్సు చేతినందు బేటరీలైటు పట్టుకొని చరచర ముందుకి నడిచిపోవుచుండెను. ఆమెతో మాట్లాడ వలెనని కుతూహలము పొడమినది. వేడిరక్తము నా ళములలో ప్రవహించ మొదలుపెట్టినది. మనవాడు ఏలాగైతేనేమి కలసుకొని సఖ్యబరుచుకొన్నాడు. మనవాడికి ఏలాగువుంటుందో......యిరువురుకలసి సినీమాకు వెళ్ళినారు కాని వారి కాఆట ఏమీ రుచిం చలేదు. కావున వారిరువురు జట్కాబండిపై మనవా డింటికి బయల్దేరినారు. యింక చెప్పవలసిన దేమున్న ది. ఆరాత్రియంతయు వారు ప్రణయమహిమలో మునిగి తేలిరి. ఉదయమున మనవాడు త్వరగాలేచి ప్రక్కపై చూచాడు. ఏమున్నది విగ్గు ఒకమూల వున్నది. కమల బోడితలతో నిద్రించుచున్నది. ఏ మున్నది...మనవాడు అదరిపడి ఒకకేక...వీథి లోపడ్డాడు. అసలుసంగతి పేటవారందరికి తెలిసినది. ఆపేటలోనే సుబ్రమణ్యశాస్త్రిగారు అని ఒకరున్నా రు. వారు విధవపెండ్లిండ్లకై పాటుపడుచున్నవారు. అతడు శాస్త్రపేరుగలవాడు. ఏమైతేనేమి? అతని కోర్కెమీరేమి? మనవాడి మనస్సు కుతూహల ము మీరేమి? Widow marriage చేసుకొ న్నాడు. 1 నెల గడచినది. రమేశమునకు ఇనస్పెక్టరు ఆఫ్ స్కూల్సుపదవి వచ్చినది. ఏలాగో ఒకలాగు సంవత్సరము గడచినది. దేవుని అనుగ్రహమువల్ల కమల గర్భవతిఅయినది..........బారసాలకు భోజనాలు..................